సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
బుధవారం 2 ఏప్రిల్ 2025
పేజీలు 8

## 5న ముప్పాళ్ళకి సీఎం చంద్రబాబు



### సభ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీ షా, ఎమ్మెల్యే సౌమ్య

**చందర్లపాడు, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్:** మండలంలోని ముప్పాళ్ళ గ్రామంలో సోమవారం ఈనెల 5వ తారీకున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జిల్లా కలెక్టర్ లక్ష్మీసా పరిశీలించారు. ఈనెల 5న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముప్పాళ్ళ గ్రామానికి రానున్నారని, 2



# శివయ్యా.. కరకట్టకు రక్షణేది?

2లో

(ఉమ్మడి కృష్ణాజిల్లా బ్యూరో చీఫ్, మేజర్ న్యూస్)

- రామలింగేశ్వర నగర్ కరకట్టపై ఇసుకాసురుల బరితెగింపు
- రాత్రి, పగలు ఇసుక లోడ్‌తో టిప్పర్లు, ట్రాక్టర్ల రాకపోకలు
- కుంగుతున్న కరకట్ట.. బీటలు వారుతున్న ఇళ్లు... పగులుతున్న వీఎంసీ అండర్ గ్రౌండ్ పైపు లైన్లు
- ఎమ్మెల్యేల మధ్య కుదిరిన ఇసుక ఒప్పందం ?
- రవాణా శాఖ అధికారుల మౌనం.. పోలీసుల చేతివాటం
- ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయంతో వణికిపోతున్న కరకట్ట వాసులు
- కౌన్సిల్ ఆమోదంకు దిక్కులేదా?
- రోడ్డెక్కితే కేసులు పెడతామంటూ డిప్యూటీ మేయర్‌కు బెదిరింపులు





## పటిష్ట పర్యవేక్షణతో..

### సజావుగా పెన్షన్ల పంపిణీ

**నందిగామ, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య నందిగామ మండలం, ఐతవరం గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. కేటగిరీల వారీగా లబ్ధిదారులకు మిగతా 2లో...

వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్‌లో..

## నిబంధనలు పాటించాలి




- పవిత్రమైన వైద్య వృత్తిని స్వీకరించిన నాడు చేసిన ప్రమాణం ప్రకారం వైద్యులు నడుచుకోవాలి
- సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించాలి.. సాధారణ కాన్పులకు ప్రాధాన్యమివ్వాలి
- నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులకు అభినందనలు
- ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ, ఏప్రిల్1, మేజర్ న్యూస్ :** వైద్యో నారాయణో హరి అన్న నానుడిని నిజం చేస్తూ వైద్యులు నైతిక విలువలకు కట్టుబడి పనిచేయాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎన్టీయార్ హెల్త్ యూనివర్సిటీలో ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం, పదవీ బాధ్యతల స్వీకరణ మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)



## 5న ముప్పాళ్ళకి సీఎం చంద్రబాబు

బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకల్లో సీఎం పాల్గొంటున్నారని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించే బహిరంగ సభకు స్థలాన్ని జిల్లా కలెక్టర్ లక్ష్మీసా, కూటమినేతలతో కలసి పరిశీలించారు. చంద్రబాబు నాయుడు పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లపై అధికారులు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులతో చర్చించారు. గ్రామంలోని దేవాలయాలు, ఖాళీ స్థలాలను పరిశీలించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నందిగామ నియోజకవర్గం మొదటిసారిగా చంద్రబాబు నాయుడు వస్తున్న తరుణంలో ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. సీఎం చంద్రబాబు నాయుడు సభ గ్రామంలో ఎక్కడ పెడితే బాగుంటుందో అని కలెక్టర్ లక్ష్మీశ కూటమినేతలతో కలసి ఈరోజు గ్రామ సమీపంలో భూములను పరిశీలించామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, టిడిపి నాయకులు మేకల సుధాకర్, ఉన్నం నరసింహారావు, దాసరి ఏసుప్రభు తదితరులు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పటిష్ట పర్యవేక్షణతో..

## సజావుగా పెన్షన్ల పంపిణీ



పెన్షన్ మొత్తాన్ని అందిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ, శాసన సభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గ్రామీ ణ, పట్టణ ప్రాంతాల్లో అధి కారుల పర్యవేక్షణతో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పెన్షన్లు అం దించడం జరుగుతోందన్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాలకు అనుగు ణంగా పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు, పూర్తిస్థాయిలో పేదరిక నిర్మూలనకు జిల్లాస్థాయి ప్రణాళికల అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

జిల్లాలో వేసవిలో తాగునీటికి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తున్నామని, మనుషులతో పాటు పశుపక్ష్యాదులకూ ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మరో పది పదిహేను రోజుల్లో ఉపాధి హామీ పథకం అనుసంధానంతో నీటి తొట్టెల ఏర్పాటును పూర్తిచేయనున్నట్లు పేర్కొన్నారు. పెన్షన్ల పంపిణీలో ఎక్కడా అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెలా మొదటి రోజున పండగ వాతావరణంలో పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. లబ్ధిదారులు ఆనందంగా ఉన్నారన్నారు. ఏప్రిల్ 5న నందిగామ నియోజకవర్గంలో జరిగే బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరవుతారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషిచేస్తున్నట్లు శాసనసభ్యులు తంగిరాల సౌమ్య అన్నారు.

# శివయ్యా.. కరకట్టకు రక్షణేది?




- రామలింగేశ్వర నగర్ కరకట్టపై ఇసుకాసురుల బరితెగింపు
- రాత్రి, పగలు ఇసుక లోడ్‌తో ట్రిప్పర్లు, ట్రాక్టర్ల రాకపోకలు
- కుంగుతున్న కరకట్ట.. బీటలు వారుతున్న ఇళ్లు... పగులుతున్న వీఎంసీ అండర్ గ్రౌండ్ పైపు లైన్లు
- ఎమ్మెల్యేల మధ్య కుదిరిన ఇసుక ఒప్పందం
- రవాణా శాఖ అధికారుల మౌనం.. పోలీసుల చేతివాటం
- ఏ క్షణాన ఏం జరుగుతుందోనన్న భయంతో వణికిపోతున్న కరకట్ట వాసులు
- కౌన్సిల్ ఆమోదంకు దిక్కు లేదా?
- రోడ్డెక్కితే కేసులు పెడతామంటూ డిప్యూటీ మేయర్‌కు బెదిరింపులు

**ఉమ్మడి కృష్ణాజిల్లా బ్యూరో చీఫ్, మేజర్ న్యూస్ :** కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల ఎమ్మెల్యేల మధ్య ఇసుక ఒప్పందం కుదిరిందా..? ఏదో మూల కేసులు రాస్తూ బిజీగా ఉండే రావాణా శాఖ అధికారులు ఈ వైపే రావడం మానేయడం వెనుక కారణమేంటి..? పోలీసులు ట్రాఫిక్ బూత్‌లలోంచి ఇసుకతో వచ్చిన వాహనాలను దగ్గరుండి బోర్డర్లు దాటిస్తుండడం వెనుక ఆంతర్యం ఏంటి..? ప్రజాప్రతినిధులు, అధికారుల చేష్టలతో రామలింగేశ్వర నగర్ కరకట్టపై ఇసుకాసురులు రెచ్చిపోతున్నా పట్టించుకొనే నాధుడే లేరా..? టిప్పర్లు, ట్రాక్టర్ల యజమానులు టన్నుల టన్నుల ఇసుక లోడ్‌తో ఈ ప్రాంతంలో ప్రయాణిస్తుండడంతో నిత్యం నరకం చూస్తున్నారు రామలింగేశ్వర నగర్ కరకట్ట ప్రాంత వాసులు..

రామలింగేశ్వర నగర్ ప్రాంతం పేద, మధ్య తరగతి ప్రజలు అత్యధికంగా నివసించే ప్రాంతం... పక్కనే కృష్ణానది ఉండడంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఈ ప్రాంత వాసులకు ఒక వరం. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఇసుక పాలసీ తీసుకొచ్చినా ఎమ్మెల్యేలను మాత్రం కంట్రోల్‌లో ఉంచలేకపోతుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా పెనమలూరు, విజయవాడ తూర్పు నియోజకవర్గాల స్థానిక ఎమ్మెల్యేలు ఇసుక సిండికేట్‌తో మిలాఖతు అయ్యారన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అందుకే కృష్ణాజిల్లాలోని రొయ్యూరు, మద్దూరు, చోడవరం గ్రామాల ఇసుక రేవుల నుంచి కరకట్ట మీదుగా వాహనాలు రామలింగేశ్వర నగర్ వరకు వస్తున్న పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### పోలీసులు..రవాణా శాఖ అధికారుల చోద్యం

కృష్ణాజిల్లాలో రొయ్యూరు, మద్దూరు, చోడవరం గ్రామాల్లో ఇసుక రీచ్ లు ఉన్నాయి. ఇక్కడ నుంచి ఇసుకను విజయవాడ తెచ్చి అక్కడ నుంచి గుంటూరు బోర్డర్ వైపు తరలించాలంటే ఈ రీచ్ ల నుంచి వెళ్ళే వాహనాలు నేరుగా బందర్ రోడ్డు మీద జాతీయ రహదారిపైనే టిప్పర్లు, ట్రాక్టర్లు వాహనాల రాకపోకలు సాగించాలి. కాని వాహనాలను నేరుగా రామలింగేశ్వరనగర్ కరకట్ట మీదుగా మళ్లిస్తున్నారు. కాని హెవీ ఇసుక లోడ్ తో వచ్చే టిప్పర్లు, ట్రాక్టర్లకు కరకట్టపై అనుమతి లేదు. కాని కరకట్టపై రాత్రి పగలు అన్న తేడాలేకుండా పదుల సంఖ్యలో టిప్పర్లు, ట్రాక్టర్లతో హారన్లు మోగించుకుంటూ వెల్తున్న పోలీసులు చూసిచూడనట్లు వదిలేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా స్క్రూబిడ్జి వద్ద ఏర్పాటు చేసిన ట్రాఫిక్ బూత్ నుంచి చేతివాటం ప్రదర్శించి వాహనాల రాకపోకలకు అనుమతిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు రవాణా శాఖ అధికారులు టిప్పర్లు, ట్రాక్టర్లతో ఇసుక కరకట్టపై వెళ్తున్న సమయంలో ఎంత మోతాదులో వెల్తుంది. ఎన్ని టన్నుల్లో వెల్తుంది అనేది చెక్ చేయాల్సిన పరిస్థితి కాని ఎక్కడా కూడా రవాణా శాఖ అధికారుల జాడే లేదు.. ఒకవేళ సమాచారమిచ్చినా మా పరిధి కాదంటూ చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### కుంగుతున్న కరకట్ట

కరకట్ట పై దాదాపు 30 నుంచి 40 టన్నుల ఇసుక లోడ్‌తో ట్రిప్పర్ వెల్తుండడంతో కరకట్ట ప్రాంతం కుంగుతుంది. ఇప్పటికే ట్రిప్పర్లు, ట్రాక్టర్ల రాకపోకలతో స్మశానం కూడలి నుంచి ఇస్కాన్ ఆలయం వరకు రోడ్డు కుంగడంతో పాటు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాంధోళన చెందుతున్నారు ఈ ప్రాంతంలో ప్రయాణించే వాహనదారులు. దాంతో పాటు టన్నుల కొద్దీ ఇసుక తో ట్రిప్పర్లు, ట్రాక్టర్లు వెల్తున్న సమయంలో ఆ ఇసుకను తడపడంతో రోడ్డు మార్గాన ఇసుక కింద పడడం ఆ మార్గాన వాహనదారులు ప్రయాణించడంతో ఆ ఇసుకపై పడి గాయాలపాలవుతున్నామంటున్నారు వాహనదారులు. అదేవిధంగా భారీ వాహనాలు కరకట్ట పై ప్రయాణిస్తున్న సమయంలో చుట్టుపక్కల ఉన్న ఇళ్ళల్లో బీటలు వారుతున్నాయని, రోడ్డుకు ఇరువైపులా డౌన్ లో నివాసాలు ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానిక నివాసితులు ఆందోళణ చెందుతున్నారు.

చిన్న పిల్లలు తిరుగుతున్న ప్రాంతంలో హైవేలపై తోలిన విధంగా తోలుతూ ప్రతి ఒక్కరికి చెమటలు పట్టిస్తున్నారు లారీల డ్రైవర్లు. మరోవైపు డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ కౌన్సిల్ లో కరకట్ట పై ఇసుక లోడ్ తో వెలుతున్న వాహనాల ద్వారా నెలకోసారి మూడు లక్షలతో వేసిన పైపులైన్లు పగిలిపోతున్నాయని ప్రతిపాదన పెట్టడంతో వాహనాల రాక పోకలు లేకుండా కౌన్సిల్ తీర్మానం కూడా చేసింది. అయినా ఇప్పటిదాకా అమ లుకు నోచుకోకపోవడం కొసమెరుపు. తాజాగా కరకట్టపై ఉన్న విఎంసి పైపు లైన్లు మరోసారి పగిలాయి. అయితే ఇటీవల స్థానిక నివాసితులు ఆందోళణకు దిగారు. కరకట్ట ప్రాంతం వైపు వెళ్ళే వాహనాలను అడ్డుకొని ధర్నా చేశారు. అయితే ఆసమయంలో అటుగా వెళుతున్న టిప్పర్లను ఆపాల్సిన పోలీసులు ఆ టిప్పర్లను వదిలేసి తాజాగా ధర్నాలో పాల్గొన్న వారిపై అక్రమ కేసులు బనాయించేందుకు ప్రయత్నిస్తున్నారంటూ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఏదిఏమైనప్పటికీ ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి కరకట్ట పై ఇసుక లారీలను నియంత్రిస్తారో లేదా యధావిధిగా ఇసుక రవాణాకు అనుమతులిస్తారో లేదో వేచి చూడాల్సిందే..








# వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్‌లో ఏపీఎంసీ నిబంధనలు పాటించాలి

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమం మంగళవారం వేడుకగా జరిగింది. ఏపీ మెడికల్ కౌన్సిల్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిధిగా హజరయ్యారు. ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ జి. సుజాత, డాక్టర్ కె. వెంకట సుబ్బనాయుడు, డాక్టర్ డి. శ్రీహరి, డాక్టర్ స్వర్ణ గీత, డాక్టర్ ఎస్. కేశవరావు బాబు, డాక్టర్ సి. మల్లేశ్వరీ ల చేత మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వైద్యుల రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్ లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ ప్రకారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు పాటించాలని ఆదేశించారు. వైద్యులు తమ సర్టిఫికెట్లను ప్రతి ఐదేళ్లకు ఒకసారి రెన్యూవల్ చేయించుకోవాలని, ఈ నిబంధన ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. దీంతో వైద్యుల పనితీరుపై పర్యవేక్షణ పెరుగుతుందన్నారు. విదేశాల్లో ఉన్న వైద్యుల విషయం లో కొంత సమస్య ఉన్నప్పటికీ వాటిని కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. వైద్యులు నైతిక విలువలు పాటించాలని, అవసరం ఉన్నా లేకపోయినా యాంటిబయోటిక్స్ వాడించడం, టెస్ట్ లు పేరుతో రోగులు ఆర్థికంగా చితికిపోయేలా వ్యవహరించకూడదన్నారు. నేడు వైద్య వృత్తి వ్యాపారమైందన్న విమర్శలకు చెక్ పెట్టాలని కోరారు. పవిత్రమైన వైద్య వృత్తిని స్వీకరించిన నాడు చేసిన ప్రమాణం ప్రకారం వైద్యులు నడుచుకోవాలని వైద్యులకు మంత్రి సూచించారు. అయితే కొంత మంది రోగులు, వారి బంధువులు ఎక్కువ టెస్ట్ లు రాసి, ఎక్కువ మందులు రాసిన వారే మంచి వైద్యులన్న ఆలోచనలో ఉన్నారని, వారు కూడా మారాల్సిన అవసరం ఉంద న్నారు. నేటి కాలంలో సిజేరియన్ ఆపరేషన్లు పెరిగిపోయాయని, అందుబా టులోకి వస్తున్న కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుని నార్మల్ డెలివరీలు జరిగేలా వైద్యం అందించాలన్నారు. ఏపీఎంసీలో మొత్తం 23 మంది సభ్యులు ఉంటా రని, నలుగురు ఎక్స్ అఫిషియో మెంబర్లు, 13 ఎలక్టెడ్ మెంబర్లను ఎన్నుకోవా ల్సి ఉందన్నారు. అలాగే మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ల ఎన్నిక కూడా జరగాల్సి ఉందన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ గోగినేని సుజాత, డాక్టర్ కాల్వకొల్లు వెంకట సుబ్బ నాయుడు, డాక్టర్ దుగ్గమాటి శ్రీహరిరావు, డాక్టర్ స్వర్ణ గీత, డాక్టర్ ఎస్. కేశవరావుబాబు, డాక్టర్ చుండూరి మల్లీశ్వరి లను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఇన్ చార్జి వైస్ ఛాన్సలర్ డి.ఎస్.వి.ఎల్. నరసింహం, ఏపీఎంసీ రిజిస్ట్రార్ రమేష్ రెడ్డి, ఎన్టీయర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాధికా రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### డాక్టర్ లక్కిరెడ్డి మురళీకృష్ణారెడ్డి జన్మదిన సందర్భంగా

# వెజిటేబుల్ బిర్యాని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మైలవరం మండలం వెల్వడం గ్రామానికి చెందిన డాక్టర్ లకిరెడ్డి మురళీ కృష్ణ రెడ్డి (యు.ఎస్.ఎ) 50 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వెల్వడం మోడల్ స్కూల్లో పూర్వ విద్యార్థుల చలివేంద్రము లో మజ్జిగ, వెజిటేబుల్ బిర్యానీ, చెక్కర పొంగలి, అరటి కాయల పంపిణీ లకిరెడ్డి పాపులమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-1992 సంవత్సరాలలో 6 నుండి 10 వతరగతివరకు చదువుకొన్న పూర్వపు విద్యార్థుల సంఘం సహకారముతో వెల్వడం మెయిన్ సెంటర్లో నిర్వహిస్తున్న కూలింగ్ మంచి నీటి చలివేంద్రం వద్దమంగళవారంఉదయం 10గంటలకు మజ్జిగ, వెజిటేబుల్ బిర్యానీ, చెక్కర పొంగలి, అరటి కాయల పంపిణీ చేశారు. డాక్టర్ లకిరెడ్డి మురళీ కృష్ణ రెడ్డి (యు.ఎస్.ఎ) 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారి నాన్న ప్రవాస భారతీయులు శ్రీ లకిరెడ్డి చిన్న పుల్లా రెడ్డ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు విద్యార్థి సంఘం నాయకులు గూదూరు నాగి రెడ్డి తెలిపారు. సుమారు 600 మంది కి పైగా మజ్జిగ, వెజిటేబుల్ బిర్యానీ, చెక్కర పొంగలి, అరటి కాయలు పంచడం జరిగింది. ముందుగా లకిరెడ్డి చిన్న పుల్లా రెడ్డి వెల్వడం మోడల్ స్కూల్లో కేక్ కటింగ్ చేసి బాలబాలికలకు కేక్, అరటికాయలు పంచడం జరిగింది. తర్వాత పూర్వ విద్యార్థుల చలివేంద్రము లోను కేక్ కట్ చేసి పాదచారులకు, ప్రయాణికులకు మజ్జిగ, వెజిటేబుల్ బిర్యానీ, చెక్కర పొంగలి, అరటి కాయల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుల్లా రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరూ కలసి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి గత ఏడు సంవత్సరాలుగా వేసవి కాలంలో రోజు చల్లటి మంచి నీటి చలివేంద్రంతో పాటు మజ్జిగ పంపిణీ చేయడం చాలా అభినందనీయం అని, పూర్వ విద్యార్థులందరి సహకారంతో ఇటు వంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడంలో గూదూరు నాగిరెడ్డి కృషి చాలా గొప్పదని కొనియాడారు. పుట్టిన రోజులు, పెళ్లి రోజులు మొదలగు కార్యక్రమాల సందర్భంగా గ్రామస్తులెవరైనా ఈ చలివేంద్రం వద్ద మజ్జిగ పంపిణీ చేస్తుకొనేందుకు అవకాశం కలిపిస్తున్నామని, పూర్వపు విద్యార్థి సంఘం నాయకులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ, ట్రెజరర్ గూదూరు నాగి రెడ్డి తెలియజేసారు. మజ్జిగ, కాయగూరల బిర్యాని, చెక్కర పొంగలి, అరటి కాయల పంపిణీకి ఆర్థిక సహకారం అందించిన శ్రీ లకిరెడ్డి చిన్న పుల్లారెడ్డిని అభినందించారు. సంఘం తరుపున అంబటికేశవ రావు, ఆనం వెంకటేశ్వర రావు, వేముల సూరయ్య, విజయ లక్ష్మీ హాజరయ్యారు.

## ఉపాధి హామీలో పశువులకు నీటి తొట్లు నిర్మాణంకు భూమిపూజ



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పశువులకు నీటి తొట్లు నిర్మించటం జరుగుతుందని ఎంపిడిఓ విజయసారధి తెలిపారు. మంగళవారం ఉదయం కౌతరం గ్రామంలో పశువుల నీటి తొట్టి నిర్మాణంకు భూమిపూజ జరిగించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సారధి మాట్లాడుతూ గుడ్లవల్లేరు మండలంలో చంద్రాల, డోకిపర్రు, కౌతవరం, పోలిమెట్ల, వడ్లమన్నాడు, వెణుతురుమిల్లి, కట్టవాని చెరువు గ్రామాలను ఎంపిక చేసినట్లు, ఒకొక్క పశువుల నీటి తొట్టు నిర్మాణ అంచనా రు.33,000లని, ఒక్కొక్క నీటి తొట్టిని 10రోజుల్లో నిర్మించి పశువులకు అందుబాటులో వుంచుతామని తెలిపారు.

# లబ్ధిదారుల ఇంటికే వెళ్లి స్వయంగా పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పేద ప్రజలను ఆదుకునేందుకోసం 33 వేల కోట్ల రూపాయలను పింఛన్ల రూపంలో పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నగరంలోని 47వ డివిజన్ ఈడేపల్లి లో మంత్రి స్వయంగా లబ్ధిదారుల ఇంటికే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ముఖ్యంగా ఈడేపల్లిలోని కిడ్నీ బాధితులు ఉయ్యూరు వీరభద్రరావు ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి 30 వేల రూపాయల పింఛను ఒకేసారి నగదు రూపంలో మంత్రి అందజేశారు. అనంతరం మంత్రి పులిచెర్ల వీర కస్తూరి, తోట రాజ్యలక్ష్మి, పరింకాయల వెంకటేశ్వరమ్మ లకు 4వేల రూపాయలు చొప్పున వితంతు పింఛన్లు పంపిణీ చేశారు. వీరి భర్తలు పింఛను పొందుతూ ఇటీవల మరణించడంతో ప్రభుత్వ తాజా నిబంధనల ప్రకారం వారికి వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇదివరకు 3 వేల రూపాయల ఉన్న పింఛనును 4 వేల రూపాయలకు పెంచి గత ఏడాది జూలై 1వ తేదీన ఏప్రిల్, మే, జూన్ 3 నెలల పింఛను కలిపి ఒకేసారి ఇవ్వడం జరిగిందన్నారు. కిడ్నీ బాధితులైన వీరభద్రరావు పానీ పూరి బండి నడుపుకునేవాడని, అతనికి ఇద్దరు కుమారులని, ఒకరు ఎంబీఏ, ఇంకొకరు డిగ్రీ చదువుతున్నారని, 4 నెలలుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేసుకుంటున్నారని, కొత్త పింఛను మంజూరు అయిందని ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి వలన పింఛను పంపిణీకి అవకాశం లేకపోయిందని, నెలకు 10 వేల రూపాయల చొప్పున 3 నెలల పింఛను 30 వేల రూపాయలు మొత్తంగా నేడు పంపిణీ చేశామన్నారు. వారి పిల్లల చదువు కోసం ప్రభుత్వం తరపున ఏదో ఒక పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఎవరైనా అర్హులైన వారు దరఖాస్తు చేసుకొని ఉంటే అన్ని విధాల పరిశీలించి కొత్త పింఛన్లు వచ్చే మే నెలలో మంజూరు చేస్తామన్నారు రాష్ట్రంలో 63,27,116 పింఛన్దారులకు ప్రతినెల రూ.2,722 కోట్ల చొప్పున పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, ఆ ప్రకారం సం.నికి రూ.33 వేల కోట్లు పింఛన్ల రూపేనా పంపిణీ చేస్తున్నామ న్నారు. సాధారణ పింఛన్లు నెలకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, కిడ్నీ బాధితులు, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల బాధితులకు రూ.10 వేలు, మంచం పట్టిన వ్యాధిగ్రస్తులకు రూ.15 వేలు చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు వారు ఎలాంటి పనులు చేయలేక పోవడంతో వారిని అన్ని విధాల ఆదుకోవడానికి ప్రభుత్వం ఎన్ని కష్టాలు ఎదురైనా వారికి అండగా నిలబడి పింఛన్లు అందజేస్తుందన్నారు. ఈరోజు ఇప్పటికే రాష్ట్రంలో 70 శాతం పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇదే నమ్మకానికి ఒక నిదర్శనమని పేర్కొన్నారు. కృష్ణాజిల్లాలో 2,34,099 పింఛన్లు ఉండగా అందులో ఇప్పటికే 75% పింఛన్లు పంపిణీ చేశామన్నారు. ప్రతినెల రూ.101 కోట్లను పింఛన్ల రూపంలో లబ్ధిదారులకు అందజేస్తున్నామన్నారు. అందులో మచిలీపట్నం నియోజకవర్గంలో 30 వేల మందికి పింఛన్లు అందజేస్తున్నామని, వాటిలో 12 వేల పింఛన్లు గ్రామీణ ప్రాంతంలో, 18 వేల పింఛన్లు పట్టణంలో ఉన్నాయన్నారు. ఇప్పటికే 70 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేశామన్నారు. మిగిలిన పింఛన్లు కూడా పంపిణీ చేస్తామన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం పి4 మార్గదర్శి-బంగారు కుటుంబం పేరుతో ఒక వినూత్న పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. పేద కుటుంబాలను పైకి తీసుకుని రావడానికి బాగా సంపాదన ఉన్న ధనికులు దత్తత తీసుకొని వారి నిధులతో పేదరికం లేకుండా చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, ఉపాధి అవకాశాల కల్పన, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రాష్ట్రంలో కొత్త పింఛన్ల గుర్తింపు కార్యక్రమం నడుస్తుందని, వచ్చే మే నెలలో కొత్త పింఛన్లు మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లను పంపిణీ చేస్తున్నదన్నారు. రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం పి-4 పేరుతో కొత్త విధానాన్ని అమలు చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ కౌన్సిలర్ పల్లిపాటి సుబ్రహ్మణ్యం, సచివాలయ అడ్మిన్ నవీన్, మునిసిపల్, సచివాలయ సిబ్బంది తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదం ఆధారంగా ఏడు రోజుల ఆహార ప్రణాళిక



**విజయవాడ ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ :** ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం అవసరమని, ఇంట్లో తయారు చేసిన నెయ్యి, కూరగాయల సూప్‌లు, ఆకుకూరలు, బాదం వంటి ప్రోటీన్ యొక్క సహజ వనరును రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలని ఆయుర్వేద నిపుణురాలు డాక్టర్ మధుమిత కృష్ణన్ సిఫారసు చేస్తున్నారు. ఇందుకోసం ఆమె ఏడు రోజుల ఆయుర్వేద ఆహార ప్రణాళికను సూచించారు. వ్యక్తిగత అవసరాలు, ప్రాధాన్యతల ఆధారంగా ఎల్లప్పుడూ భోజనాన్ని ఎంచుకోవాలని అన్నారు. సమతుల్య భోజనం కోసం తీపి, పులుపు, ఉప్పు, చేదు, ఘాటు, వగరు అనే ఆరు రుచులను చేర్చుకోవాలని చెప్పారు. ఈ సరళమైన ఆయుర్వేద ఆహార ప్రణాళికను అనుసరించడం ద్వారా, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చని, కాలానుగుణ ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని మధుమిత కృష్ణన్ పేర్కొన్నారు.

## జాతీయపతాక ఆవిర్భావ దినోత్సవం



**జి.కొండూరు మేజర్ న్యూస్:** గ్రామంలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయపతాక ఆవిర్భావదినోత్సవం వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల పాఠశాల విద్యారత్న అవార్డు గ్రహీత కొల్లి నాగేశ్వరావు మాట్లాడుతూ జాతీయపతాకం ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు.అనంతరం విద్యార్థులు జాతీయజండా గురించి దేశభక్తి గీతాలు ఆలపించారు.వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మేమేంటోలను చైర్మన్ అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంకమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**పమిడిముక్కల ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం వీరంకిలాకులో గల శ్రీ పద్యాల అంకమ్మ తల్లి దేవాలయంలో మంగళవారం జరిగిన ప్రథమ వార్షికోత్సవ వేడుకలలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొని స్వయంగా కొద్దిసేపు భక్తులకు వడ్డన చేశారు. అనంతరం ఆయన కూడా భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు రాజులపాటి శ్రీనివాసరావు, నాదెండ్ల సుబ్రహ్మణ్యం తదితరులతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**పమిడిముక్కల ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండలం హనుమంతపురం గ్రామంలో మంగళవారం జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా పింఛను నగదును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమల్లో భాగంగా గెలిచి అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛను 4వేల రూపాయలకు పెంచి అందిస్తోందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తమ ప్రభుత్వం అన్ని విధాలుగా పేదలను ఆదుకునేందుకు సహాయ సహకారాలను అందిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజా తోపాటు ఎండిఓ డి.వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు లింగమనేని బాబురావు, కొల్లిపర బాబి లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాసవీ వృద్ధాప్య పెన్షన్స్ పంపిణీ

**నందిగామ, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్:** ఏప్రియల్ నెల (52 వ నెల) "వాసవీ వృద్ధాప్య పెన్షన్స్" పంపిణీ మంగళవారం నిర్వహించారు.ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, కార్యక్రమ నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు.ఒక్కో కుటుంబానికి 500:00 చొప్పున 10 నిరు పేద ఆర్యవైశ్య కుటుంబాలకు 5000 పంపిణీ చేశారు. నందిగామ వాసవీ మార్కెట్ వ్యాపారస్తుడు రాచూరి జగన్నాథం రత్నకుమారి దంపతులు వారి అల్లుడు-కుమార్తె తవ్వా పవన్ కుమార్- ధనలక్ష్మీ చిరంజీవులు రుత్విక-దేవాన్ష్ (దుబాయ్) వారి సౌజన్యంతో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో 4వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మారం అమరయ్య పాల్గొన్నారు.

## వర్ధంతి కార్యక్రమంలో శాసనసభ్యులు యార్లగడ్డ



**గన్నవరం, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం, కేసరపల్లి గ్రా మంలో కీర్తిశేషులు మూల్పూరి సత్యనారాయణ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనీ కీర్తిశేషులు మూల్పూరి సత్యనారాయణ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలియజేసిన ప్రభుత్వ విప్ గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ముసునూరు రత్న బోస్, మూల్పూరి బాలకృష్ణ, దాసరి వెంకట బాలవర్ధన రావు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభం



**పమిడిముక్కల ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హనుమంతపురం గ్రామంలో మంగళవారం జాతీయ ఉపాధి హామీ పథకం పనులను మండల పరిషత్ ఉపాధ్యక్షుడు, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు కొడమంచిలి మహేష్ ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు, మహేష్‌లు కొబ్బరికాయ కొట్టి ఈ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, రాజులపాటి రామాంజనేయులు, రాజులపాటి కృష్ణారావు, పోరంకి రాము, పోరంకి నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సబ్సిడీ రుణాల లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు



**పమిడిముక్కల ఏప్రిల్ 1 మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాల పథకంలో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఈనెల 2వ తేదీ బుధవారం పమిడిముక్కల మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు ఎండిఓ డి. వెంకటేశ్వరరావు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తమ తమ ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 10 గంటల కు మండల పరిషత్ కార్యాలయానికి హాజరు కావలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. మండలంలో కాపు కార్పొరేషన్ ద్వారా 57 లక్షల రూపాయల 17 యూనిట్లకు అందించనున్నట్లు చెప్పారు. ఇందులో 50 శాతం సబ్సిడీ కాగా మిగిలిన 50 శాతం బ్యాంకు రుణంగా ఉంటుందన్నారు. అలాగే బీసీ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా 49 మంది లబ్ధిదారులకు 93.5 0 లక్షల రూపాయల రుణాలను అందించనున్నట్లు తెలిపారు. ఇందులో కూడా 50 శాతం సబ్సిడీ ఉంటుందని మిగిలిన 50 శాతం బ్యాంకు రుణంగా అందిస్తుందని తెలిపారు. కావున దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులందరూ తప్పనిసరిగా ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సి ఉందన్నారు.

## లోన్లు దరఖాస్తుదారులకు 3న గుడ్లవల్లేరులో ఇంటర్వ్యూలు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలంలో కార్పొరేషన్ లోన్లు కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 3వతేదీ అనగా గురువారం ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు గుడ్లవల్లేరు మండల పరిషత్ ప్రాంగణములో అర్జీదారులకు ఇంటర్వ్యూ నిర్వహించబడునని ఎంపిడిఓ టి.విజయసారధి తెలిపారు. కార్పోరేషన్ లోన్లకు దరఖాస్తు చేసుకున్నవారంతా అర్జీతో పాటుగా ఆధార్ కార్డు, రైస్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రము, బ్యాంక్ పాస్ పుస్తకము మొదలగు ధృవపత్రాలు అసలు(ఒరిజినల్), 2 నకళ్ళు(జిరాక్స్) తీసుకుని ఇంటర్వ్యూకి హాజరు కావలసినదిగా ఎంపిడిఓ సారధి తెలియజేసారు.

# జేడీ లక్ష్మీనారాయణను సన్మానించిన రామిరెడ్డి శ్రీధర్





**నందిగామ, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్:** పట్టణంలోని పర్యావరణ పరిరక్షణ సమితి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్ స్వగృహానికి మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణ మంగళవారం విచ్చేశారు.జేడీ లక్ష్మీనారాయణకి రామిరెడ్డి శ్రీధర్, కాకతీయ విద్యాసంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్, ఆసరా ఫౌండేషన్ వాసిరెడ్డి వంశీ స్వాగతం పలికి సన్మానం చేశారు.మొక్కలు పెంపకం ఇంకుడు గుంతలు ప్లాస్టిక్ వాడకం పై ప్రజలకు అవగాహన కల్పించాలని, పర్యావరణ పరిరక్షణ విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని రామిరెడ్డి శ్రీధర్ జెడి లక్ష్మీనారాయణ తెలిపారు.ప్రస్తుత పరిస్థితుల్లో గాలిలో తేమశాతం తగ్గి ఉష్ణోగ్రతలు పెరిగిపోవటానికి కారణం అవుతుందని కాబట్టి ప్రజలందరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు పెంచాలని జెడి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు.గత ఐదు సంవత్సరాల నుంచి ప్రభుత్వం నుంచి మొక్కల సరఫరా ఆగిపోయింది కాబట్టి ప్రభుత్వం నర్సరీల ద్వారా మొక్కలు పెంచి వివిధ సంస్థల ద్వారా మొక్కలు సరఫరా చేయాలని తెలిపారు.ప్రస్తుతం ఎక్కడ చూసినా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతుంది. నీటి ఎద్దడి తగ్గించాలి అంటే ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయటం ముఖ్యమని ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటుచేసి ప్రతి నీటి బొట్టు ఒడిసి పట్టుకోవాలని అన్నారు.వర్షాలు అధికంగా కురవాలంటే అడవుల్లో సైతం మొక్కలు పెంచడం జరగాలని మొక్కల విస్తీర్ణత పెరగటం వల్ల వర్షాలు ఎక్కువగా కురుస్తాయని తెలిపారు.ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించడం మన అందరి ముఖ్య బాధ్యతని, ప్లాస్టిక్ వాటర్ బాటిల్ టీ స్టాల్ వద్ద పేపర్ గ్లాస్ వాడకం ప్లాస్టిక్ కవర్లలో టి పార్సిల్ విధానాన్ని తగ్గించాలని ఆయన కోరారు.

# పశువుల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్లు ఏర్పాటు

### పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్



**గన్నవరం,(ఉంగుటూరు), ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ :** వేసవిలో పశువుల దాహార్తిని తీర్చేందుకు గ్రామీణ ప్రాంతాల్లో నీటి తొట్లు ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన ఉంగుటూరు మండలం, మానికొండ గ్రామంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ ఎం కృష్ణతేజ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం డైరెక్టర్ వీకే షణ్ముఖ్ కుమార్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తదితరులతో కలిసి పశువుల తాగునీటి తొట్ల నిర్మాణ భూమిపూజ, సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో పశువుల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా 15 వేల తాగునీటి తొట్టెలను నిర్మించేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని, ఆ మేరకు ఏప్రిల్ 15 నాటికి నిర్మాణాలను పూర్తి చేసే విధంగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. వీటి నిర్మాణం ద్వారా వేసవికాలంలో పశువులకు తాగేందుకు నీటి సమస్య లేకుండా చూడడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. దీనిలో భాగంగా మానికొండ గ్రామపంచాయతీ పరిధిలోని రెండు గ్రామాలలో పశువుల తాగునీటి తొట్లను నిర్మించేందుకు నేడు భూమి పూజ చేశామన్నారు. రానున్న వారం రోజుల్లో వాటి నిర్మాణాలను పూర్తి చేసి నీటి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డివిజన్ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు, డిపిఓ జే అరుణ, తహసిల్దార్ జె విమల కుమారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## భర్త మరణించిన వెంటనే భార్యకు పింఛను మంజూరు

**పామర్రు ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ :** పామర్రు మండల పరిధిలోని అడ్డాడ గ్రామంలో వృద్ధాప్య పింఛన్ పొందుతూ కాటూరి మోహనరావు ఇటీవల మరణించగా వెంటనే ఆయన భార్యకు వితంతువు పింఛన్ మంజూరైంది. గ్రామానికి చెందిన మోహన రావు గత నెలలో మృతి చెందగా వెంటనే ఆయన భార్యకు ఈ నెలలో వితంతు పెన్షన్ మంజూరవడంతో ఆ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్ ఆమెకు పింఛన్ అందించారు. భర్త మరణించిన వెంటనే భార్యకు పింఛన్ మంజూరు చేయడం పట్ల స్థానిక ఎమ్మెల్యే కుమార్ రాజాకు, కూటమి ప్రభుత్వానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో పయనింప చేసేందుకు కృషిచేస్తామని నాయకులు పేర్కొన్నారు.

## తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎమ్మెల్యే కృషి



**నందివాడ, మేజర్ న్యూస్:** ప్రస్తుత వేసవి సీజన్లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఎమ్మెల్యే రాము అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని టిడిపి నాయకులు వేనిగండ్ల రామకృష్ణ(నాని) పేర్కొన్నారు. స్వర్గీయ గాది రాజు వెంకటరామరాజు జ్ఞాప కార్థం వారి కుమారులు నాగరాజు, రామకృష్ణ రాజు, కోటిపల్లి ధర్మరాజు,, స్వర్గీయ తేరా బత్తుల పోతురాజు సంపూర్ణమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు చిన్న సుబ్బ రాజుల దాతృత్వంతో మండల పరిధిలోని పోలాసి వారిపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన సురక్షిత తాగునీటి ఆర్వో వాటర్ ప్లాంట్ ను మండల టిడిపి నేతలతో కలిసి టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ (నాని)మంగళవారం ప్రారంభిం చారు. ఈ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి సహకరించిన దాతలను రామకృష్ణ,, మండల టిడిపి నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భాగస్వామ్యులు కావాలని వెనిగండ్ల నాని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ యార్లగడ్డ రవిబాబు, సీనియర్ టిడిపి నాయకులు చేకూరి జగన్మోహన్రావు, అందుగుల యేసు పాదం, సర్పంచ్ సింగాల రాధాకృష్ణ, గ్రామ టిడిపి చింత కమలయ్య, పార్టీ నాయకులు మద్దాల రాజేష్, గొల్లపల్లి నాగబాబు, రామకూరి సాల్మన్ రాజ్, బండి సుబ్రమణ్యం, బొడ్డు ప్రకాశం, పండ్రి నాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సీసీ రోడ్ల నిర్మాణం

## పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా



**పమిడిముక్కల ఏప్రిల్ 01 మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా గ్రామాలలో సౌకర్యాలను మెరుగుపరిచేందుకు తమ కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని హనుమంతపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లను పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలోనే పమిడిముక్కల మండలంలో దాదాపు 6 కోట్ల రూపాయలు వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అంతేకాక ఆర్ అండ్ బి శాఖ ద్వారా మరో నాలుగు కోట్ల రూపాయలతో రోడ్లను అభివృద్ధి పర్సనల్ ఉన్నట్లు తెలిపారు. త్వరలో ఈ పనులకు సంబంధించి టెండర్ పిలవనున్నట్లు తెలిపారు. గ్రామాలలో మెరుగైన వసతులు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. సంక్షేమం - అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం రెండింటిని సమానంగా చూస్తూ అభివృద్ధి పదంలో పయనిస్తోందని, అందుకే ఇది మంచి ప్రభుత్వం గా ప్రజల నుండి మన్ననలు పొందుతున్నామన్నారు. తనను గెలిపించిన పామర్రు నియోజకవర్గ ప్రజలకు తాను సేవకుడిలా సేవలందిస్తున్నానని, చేస్తున్న అభివృద్ధిని గమనించి ప్రతి ఒక్కరు తనకు సహకారం అందించాలని కోరారు. రానున్న కాలంలో మిగిలిన రోడ్లను కూడా సిసి రోడ్లుగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, మరో రెండు నెలల్లో ఈ రోడ్ల పనులను కూడా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో గ్రామాలను పట్టించుకోకపోవడంతో అభివృద్ధికి నోచుకోక ప్రజల తీవ్ర అవస్థలు పడ్డారని విమర్శించారు. గ్రామాల్లో ఏ రోడ్లకు వెళ్లిన వాటి దుస్థితిని చూసి బాధ కలుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధాన రహదారులకు ముందుగా మరమ్మతులు చేపట్టామని, అనంతరం గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించామన్నారు. నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని, ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సైతం నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై తను మాట్లాడటం జరిగిందన్నారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా స్పందించి నిధులు విడుదల చేసేందుకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. మండల పరిధిలోని వేల్పూరు వద్ద ఇటీవల వంతెన కూలిపోగా కోటి పది లక్షల రూపాయలు మంజూరయ్యాయని, ప్రస్తుతం నూతన వంతెన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. నియోజకవర్గ పరిధిలో ఎన్నో వంతెనలు శిథిలావస్థకు చేరాయని, వాటి స్థానంలో నూతన వంతెనలు నిర్మించాల్సిన అవసరం ఉందని అందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తొలుత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 23.50 లక్షలు, జిల్లా సీనరేజ్ నిధులు నాలుగున్నర లక్షలు మొత్తం 28 లక్షల రూపాయలతో నిర్మించిన 7 సీసీ రోడ్లను ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు, ఎండిఓ డి.వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ ఏఈ పృథ్వీరాజ్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు లింగమనేని బాబురావు, మైనేని ఇందిర, జక్కా శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, సుబ్రహ్మణ్యం, రామారావు, పంచాయతీ కార్యదర్శి పివిఎన్ లక్ష్మి లతోపాటు పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు.





# ఉపాధి హామీ పథకం కింద ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తాం

## పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్





**గన్నవరం, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వచ్చే మూడు నెలలకు కూలీలకు పని కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం పంచ ప్రాధాన్యాల పేరిట గ్రామాల్లో పనులు కల్పించనుందని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన గన్నవరం మండలం, గన్నవరం గ్రామంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ ఎం కృష్ణతేజ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం డైరెక్టర్ వీకే షణ్ముఖ్ కుమార్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తదితరులతో కలిసి పర్యటించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పొలంలో చెరువు తవ్వడం, ఉద్యాన పంటలకు పాదులు చేయడం వంటి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26వ సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొత్త పనులకు శ్రీకారం చుట్టామన్నారు. వేసవిలో పశువుల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా 15 వేల తాగునీటి తొట్టెలను నిర్మించేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఆ మేరకు ఏప్రిల్ 15 నాటికి నిర్మాణాలను పూర్తి చేస్తామని, తద్వారా వేసవికాలంలో పశువులకు తాగునీటి సమస్య లేకుండా చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకం అమలులో ఏప్రిల్, మే, జూన్ నెలలు ఎంతో కీలకమని, పనులేవి లేక పెద్ద మొత్తంలో కూలీలు ఖాళీగా ఉండే సమయమని గుర్తు చేస్తూ, ప్రతి గ్రామపంచాయతీలో అవసరమైన పనులను గుర్తించి ప్రతి ఒక్కరికీ పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పథకం కింద పనులేవీ లేవనే పరిస్థితి రాకూడదని, ఆ దిశగా అధికారులు తగిన చర్యలు తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని సూచించారు. దీని ద్వారా వారికి వేతనం లభించడంతోపాటు రాష్ట్రంలోని ఆయా గ్రామాలకు సిసి రోడ్లు, ఉద్యానవన సంరక్షణ, నీటి గుంతల సంరక్షణ తదితర పనుల రూపంలో సంపద లభిస్తుందన్నారు. వీటన్నిటిని ప్రణాళిక బద్ధంగా ముందుకు తీసుకువెళ్తే ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్రం ముందంజలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకం ప్రకారం ఒక జాబ్ కార్డులోని కుటుంబం సభ్యులందరికీ సంవత్సరానికి వంద పని దినాలు కల్పించడం జరిగిందని, అయితే అభ్యర్ధన మేరకు ఎక్కువ పని దినాల కల్పనకు ప్రయత్నిం చేస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన 52 కరువు మండలాల ప్రాంతాలలో 150 రోజుల పని దినాలు కల్పించే దిశగా చర్యలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డివిజన్ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు, డిపిఓ జే అరుణ, ఎంపీడీవో టి స్వర్ణలత, తహసిల్దార్ కేవీ శివయ్య తదితరులు పాల్గొన్నారు.




## పెన్షన్ సొమ్ముతో పరారైన వెల్ఫేర్ అసిస్టెంట్

**కంచికచర్ల ఏప్రిల్ 1మేజర్ న్యూస్ :** కంచికచర్లలో మంగళవారం పెన్షన్ పంపిణీలో భాగంగా సచివాలయం 3 వెల్ఫేర్ అసిస్టెంట్ తోట తరుణ్ కుమార్ 7లక్షల 50 వేలతో పరారైనట్లు ఎంపీడీవో బి.లక్ష్మీ కుమారి తెలిపారు. వెల్ఫేర్ అసిస్టెంట్ గా తోట తరుణ్ కుమార్ గత జులై నెలలో జాయిన్ అయ్యాడన్నారు. మార్చి 30,31 సెలవు దినాలు కావడంతో 29వ తేదీనే లబ్ధిదారులకు అందించవలసిన పెన్షన్ సొమ్ము ఆయా ఉద్యోగస్తులకు అప్పగించారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం నుంచి పెన్షన్ పంపిణీ చేయవలసి ఉండగా తరుణ్ రాలేదు. అతని ఫోన్ స్విచ్ ఆఫ్ లో ఉండటంతో అధికారులు ఆరా తీస్తే పరారైనట్లుగా తెలిసింది. వెంటనే సంబంధిత అధికారులకు తెలియపరిచి అతనిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి పెన్షన్ దారులకు ఇబ్బందులు కలగకుండా మరో పద్ధతిలో పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## ఏసుక్రీస్తు గొప్ప దేవుడు : ఎమ్మెల్యే కుమార్ రాజా



**మొవ్వ (ఏప్రిల్ 1) మేజర్ న్యూస్:** విశ్వవ్యాప్తంగా 72 శాతం జనాభాతో పూజింపబడుతున్న గొప్ప దేవుడు ప్రభువైన యేసుక్రీస్తు అని స్థానిక శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెదపూడి బేతేలు మందిరంలో క్రీస్తు సువార్త మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభువైన ఏసుక్రీస్తు మార్గాన పయనించాలన్నారు. ప్రభువైన యేసుక్రీస్తు ఎంతో గొప్ప దేవుడని ప్రతి ఒక్క క్రైస్తవుడు ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించి ప్రభువు కృపకు పాత్రులు కాగలరని ఎమ్మెల్యే కుమార్ రాజా క్రైస్తవులకు పిలుపు నిచ్చారు. పెదపూడి బేతేలు చర్చి అధినేత పాస్టర్ ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో జరుగుతున్న బేతేలు సువార్త మహాసభలు అనంతరం కాజా గ్రామ శివారు మంద పాలెంలో జరుగుతున్న సువార్త మహాసభల్లో ఎమ్మెల్యే కుమార్ రాజా పాల్గొని ప్రసంగించారు.

## ఉపాధి కూలీలకు వేతనాలు వెంటనే చెల్లించాలి



**మొవ్వ (ఏప్రిల్ 1) మేజర్ న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన ఉపాధి కూలీలకు 6 నుంచి 8 వారాలు పెండింగు వేతనాల బకాయిలు వెంటనే చెల్లించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం నారాయణరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి 2050 కోట్లు వేతనాలు బకాయిలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు రోజుకి రూ.600లు వేతనం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం 307 రూపాయలు మాత్రమే ఉపాధి కూలీ నిర్ణయించడం తగదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధి పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని లేకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని నారాయణరావు హెచ్చరించారు.

## పేదలకు మెరుగైన వైద్యం అందించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** వైద్య చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చే పేదల పట్ల సహృదయంతో వ్యవహరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యులను కోరారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంపై వచ్చిన ఫిర్యాదులపై మంగళవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా క్రమశిక్షణా కమిటీ (డిస్ట్రిక్ట్ డిసిప్లినరీ కమిటీ) సంబంధిత వైద్య అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఉద్దేశించిన డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం లక్ష్యం మేరకు ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పేషంట్లకు బిల్లుల భారం లేకుండా పూర్తి నగదురహిత వైద్యం అందించేలా ఆసుపత్రి యాజమాన్యం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) కింద ప్రభుత్వ ఉద్యోగులకు వైద్యం నిరాకరించకుండా పూర్తి వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వం సైతం ఈహెచ్ఎస్ పెండింగ్ బిల్లులను చెల్లించిన వైనాన్ని ఆయన ఈ సందర్భంగా ఆసుపత్రుల యాజమాన్యానికి గుర్తు చేశారు. ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శర్మిష్ఠ, డీసీహెచ్ఎస్ డాక్టర్ ఎం జయకుమార్, జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవ సమన్వయ అధికారి డాక్టర్ ఎస్ బి సతీష్, కమిటీ నెంబరు డాక్టర్ కేశవ కృష్ణ, పలు ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి మహిళలకు ఉచిత కుట్టు మెషిన్ల పథకం

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** పేదింటి మహిళల స్వయం ఉపాధికై ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ, శిక్షణ కొరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఉచిత కుట్టు మెషిన్ల పంపిణి పథకం 2025 ను ప్రారంభించింది. ఈ పథకం ద్వారా మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ ఇస్తూ, కుట్టు మిషన్లు కూడా పంపిణీ చేస్తారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలలో 60 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి 3 వేల చొప్పున మొత్తంగా 1 లక్ష వరకు కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేయనుంది.

**ఉచిత కుట్టు మిషన్ల దరఖాస్తుకు అర్హతలు :** మహిళలు మాత్రమే ఈ పథకానికి అర్హులు. ఆంధ్రప్రదేశ్ స్థిర నివాసి అయి ఉండాలి. సరియైన ఆధార్ కార్డు కలిగి ఉండాలి. సంబంధిత కుల ధ్రువీకరణ పత్రము కలిగి ఉండాలి. వయసు 20 నుండి 40సం. మధ్య ఉండాలి. ఆదాయం సంవత్సరానికి గ్రామాల్లో 1.5 లక్షలు, పట్టణాల్లో 2 లక్షలకు మించరాదు. వితంతువులు, దివ్యంగ మహిళలకు ప్రాధాన్యం ఇస్తారు. ట్రైనింగ్ తీసుకునే సమయంలో హాజరు కనీసం 70% ఉంటే కుట్టు మెషిన్ ఇస్తారు. ప్రస్తుతం బిసి, ఇడబ్ల్యుఎస్ కులాలకు చెందిన వారు అర్హులు. హౌస్ మ్యాపింగ్ ను ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉంది.

**దరఖాస్తుకు జతపరచవలసినవి :** స్వంతంగా దరఖాస్తు చేసుకోవడానికి ఎటువంటి ఆప్షన్ ఉండదు. కేవలం మీరు ఉన్నటువంటి గ్రామ లేదా వార్డు సచివాలయంలో మాత్రమే దరఖాస్తుకు ఆప్షన్ ఇస్తారు. కింద తెలిపిన డాకుమెంట్స్ జిరాక్స్ లు జతపరచాలి. 1. ఆధార్ కార్డు 2. ఆదాయ ధ్రువీకరణ పత్రము 3. కుల ధ్రువీకరణ పత్రము 4. రేషన్ / రైస్ కార్డు 5. పనిచేస్తున్న మొబైల్ నెంబర్ 6. పాస్ పోర్ట్ సైజు ఫోటో 7. దరఖాస్తు ఫారం

## నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులుగా రాంబాబు



**జి కొండూరు మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండలం కౌలూరు గ్రామానికి చెందిన వణుకూరు రాంబాబుకు నియోజవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులుగా నియామక పత్రాలను కేంద్ర కార్యాలయం నుంచి అందజేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల అనుసారం మాజీ మంత్రి మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ జోగి రమేష్ ఆశీస్సులతో తనకు ఈ పదవులు లభించింది అని వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు అనంతరం మాజీ మంత్రి జోగి రమేష్ వణుకూరు రాంబాబుకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు అనంతరం నాకు ఈ పదవి రావటానికి కారకులైన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్, మాజీ మంత్రి మైలవరం సమన్వయకర్త జోగి రమేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేసి అధినాయకులతో కలిసి ఎటువంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతి పై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి



**కృత్తివెన్ను, ఏప్రిల్1, మేజర్ న్యూస్ :** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై క్రైస్తవ సోదరులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసి సరైన రీతిలో దర్యాప్తు చేపట్టాలని కృత్తివెన్ను మండల యూపిఏ అధ్యక్షులు పాస్టర్ బీవీ డేనియల్ రాజ్, క్రైస్తవ సోదరులు డిమాండ్ చేశారు. మంగళవారం 216 జాతీయ రహదారి సంఘమూడి గ్రామం నుండి సీతనపల్లి తహసిల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. రాష్ట్రంలో ఇటీవల కాలంలో క్రైస్తవులపై దాడులు పెరిగాయని ప్రభుత్వం చర్యలు తీసుకుని దాడులు నివారించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల రాజమండ్రి వద్ద అనుమానస్పద రీతిలో మృతి చెందిన ప్రవీణ్ పగడాల మృతిపై దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను బయటపెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. పాస్టర్ ప్రవీణ్ మృతి క్రైస్తవ సంఘాలలో అలజడి సృష్టించిందని వారు పేర్కొన్నారు. దర్యాప్తులో పక్షపాత ధోరణి ప్రదర్శించకుండా క్రైస్తవులకు న్యాయం చేయాలన్నారు. లేనిపోని అపోహలు సృష్టించి క్రైస్తవులను బాధించే విధంగా కొంతమంది ప్రయత్నాలు చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జాతీయ రహదారిపై వందలాదిమంది క్రైస్తవ విశ్వాసులు వివిధ మండలాల పాస్టర్లు పాల్గొని శాంతి ర్యాలీ నిర్వహించారు. ప్లే కార్డులు ప్రదర్శిస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద మానవహారం నిర్వహించి తమ నిరసన తెలిపారు. కృత్తివెన్ను పోలీస్ స్టేషన్లో న్యాయంగా విచారణ చేపట్టాలని క్రైస్తవులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మైల రత్నకుమారి, చిన్న గొల్లపాలెం సర్పంచ్ పెనమాల సునీల్ పలువురు నాయకులు, కృత్తివెన్ను బంటుమిల్లి కలిదిండి తదితర మండలాల నుండి పెద్ద ఎత్తున పాస్టర్లు విశ్వాసులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నం నగరంలో పారిశుధ్యంపై దృష్టి సారించాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో మచిలీపట్నం పారిశుధ్యం పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరంలో ఎస్బిఐ మార్కెట్ యార్డు, లేడీ యాంప్టిల్ కళాశాల, పద్మావతి మహిళా కళాశాల తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సీ.సీ.టీవీలు ఎలా పనిచేస్తున్నాయో మొబైల్ ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మచిలీపట్నం నగరంలో కాలువల ఆక్రమణల తొలగింపు గత 27 రోజులుగా కొనసాగుతుందన్నారు. దీంతో పారిశుధ్యం కొంత గాడి తప్పిందన్నారు. ఇకపై పారిశుధ్యం పైన కూడా ప్రత్యేక దృష్టి సారించి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. నగరంలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగించాలన్నారు. డంపింగ్ యార్డ్ లో ఉన్న చెత్తను జాప్యం చేయక సత్వరమే తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ బాపిరాజు మాట్లాడుతూ రోజు 36 వేల మెట్రిక్ టన్నుల చెత్త లోడ్ చేస్తున్నామన్నారు. కాలువల ఆక్రమణ తొలగింపు జరుగుతుండడంతో పారిశుధ్యం చేపట్టడంలో కొంత ఆలస్యం అవుతుందన్నారు. కాలుష్య నియంత్రణ మండలి బోర్డు సమావేశం జరగాల్సి ఉందని అందులో మన కృష్ణ జిల్లాకు 2 కాంపాక్టర్లు రానున్నాయన్నారు. ప్రస్తుతం100 తోపుడుబండ్లను కార్మికులకు ఇచ్చామని వాటి ద్వారా డివిజన్లో చెత్తను ఎప్పటికప్పుడు తొలగిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఇన్చార్జ్ ఆర్డిఓ సిహెచ్ పద్మావతి, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనందకుమార్, బీసీ సంక్షేమ అధికారి రమేష్,డి టి డబ్ల్యూ ధూర్జటి ఫణి,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి చిన్న నరసింహులు, మార్కెటింగ్ ఎడి నిత్యానందం, తహసిల్దార్లు మధుసూదన్, నాగభూషణం, టి పి ఓ హరి ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ వారి కొరకై ఉన్న ప్రత్యేక రక్షణ చట్టాలు గూర్చి పరిజ్ఞానం కలిగి ఉండాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మహిళలు,చిన్నారులపై జరుగుతున్న నేరాలను నియంత్రించడం కోసం జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ఆదేశాల మేరకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వాసా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోతేపల్లి బిసి గురుకుల పాఠశాల మచిలీపట్నంలో శక్తి మొబైల్ యాప్ వినియోగం, గుడ్ టచ్ - బ్యాడ్ టచ్, బాల్య వివాహాల నిషేధ చట్టం, సైబర్ క్రైమ్, ఫోక్సో,సామాజిక మాధ్యమాల వినియోగం, అత్యవసర సేవలు - హెల్ప్ లైన్ నెంబర్లు, ఇతర మహిళా సంబంధిత నేరాలపై విద్యార్థినలకు, మహిళలకు స్పష్టమైన అవగాహన కల్పించడం జరిగింది. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ అభివృద్ధి చేసిన శక్తి మొబైల్ యాప్ ద్వారా తక్షణ సహాయం పొందవచ్చునని, సమయం కానీ సమయమైనప్పటికీ, అత్యవసర పరిస్థితులు ఎదురుపడిన, ప్రమాదం పొంచి ఉందని అనుమానం కలిగిన మీటా నొక్కితే చాలు మీ భద్రత మాదంటూ భరోసా కల్పించారు. చిన్నారులు యువతులు మహిళలు వారికి ఏదైనా సమస్య ఎదురైతే దాని గురించి పోలీసులకు ఫిర్యాదు చేయాలంటే భయంతో సమస్యను వారిలోనే దాచుకొని నలిగిపోతున్నారు. అలాకాకుండా మహిళల భద్రత కోసం ఉన్న ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్లకు సమాచారం అందిస్తే మీ వివరాలు గోప్యంగా ఉంచడమే కాక మీ సమస్యను తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అత్యవసర పరిస్థితిలో SOS బటన్ నొక్కితే, కొన్ని నిమిషాల వ్యవధిలోనే పోలీసు బృందాలు మీ వద్దకు వచ్చి మీకు సహాయం అందిస్తారని, కావున మీతో పాటు మీ కుటుంబ సభ్యులు, సన్నిహితులు, మిత్రులు తప్పకుండా శక్తి మొబైల్ యాప్ ను మొబైల్ ఫోన్లో నిక్షిప్తం చేసుకుని, రిజిస్టర్ కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఉషారాణి, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై రమేష్, శక్తి టీం సిబ్బంది, స్కూల్ యాజమాన్యం విద్యార్థులు పాల్గొన్నారు.

# మామయ్య ఆశయాలకు అనుగుణంగా నడచుకుంట

**ఆయన నుర్పిన విలువలే నేటి విజయానికి కారణం**

**మచిలీపట్నం అభివృద్ధి చేసి వారి ఆశయాలను సాకారం చేస్తా**

**నడకుదిటి నరసింహారావు నాలుగో వర్ధంది కార్యక్రమంలో**

**మంత్రి కొల్లు రవీంద్ర భావోద్వేగం**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నడకుదిటి నరసింహారావు అనే బ్రాండ్ ఇమేజ్‌ను ఎన్ని తరాలైనా మచిలీపట్నం ప్రజలు మరచిపోలేరని, వారి ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మాజీ మంత్రి నడకుదిటి నరసింహారావు నాలుగో వర్ధంతి సందర్భంగా మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభ నిర్వహించారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావుగారితో కలిసి నరసింహారావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారితో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కరోనా బారిన పడినప్పటికీ ఆయనలో ఉన్న ధైర్యం చూసి మాకే ఆశ్చర్యం కలిగిందని, తిరిగి ఆరోగ్యంగా ఇంటికి వస్తారని నమ్మినప్పటికీ తిరిగి రాని లోకాలకు చేరుకున్నారు. రాజకీయాల్లో నడకుదిటి నరసింహారావు అంటే ఆజాత శత్రువు అన్నారు. వ్యాపార రంగంలో ఎదిగిన క్రమం ఎందరికో ఆదర్శప్రాయం అన్నారు. అర్బన్ బ్యాంకు డైరెక్టర్‌గా, అర్బన్ బ్యాంకు ప్రెసిడెంట్‌గా చేసిన సేవలు ఛిరస్మరణీయం. రాజకీయాల్లో అడుగు పెట్టిన కొత్తలో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొన్నప్పటికీ ధైర్యంగా నిలబడి మంత్రి వరకు ఎదిగారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నిరంతరం శ్రమించారు. తెలుగుదేశం పార్టీకి మచిలీపట్నం నియోజకవర్గాన్ని కంచుకోటగా మార్చారు. కుటుంబ సభ్యులను చంపిన వారికి కూడా క్షమాభిక్ష ప్రసాదించిన మానవతా మూర్తి నడకుదిటి నరసింహారావు అన్నారు. రాజకీయాల్లో వచ్చిన మార్పుల్ని చూసి, అక్కడ ఇమడలేమని గుర్తించి సున్నితంగా తప్పుకున్నారు. అనంతరం నాకు సీటు ఇవ్వాలని సూచించారు. నా గెలుపు వెనుక నిలబడ్డారు. రాజకీయాలకు దూరంగా ఉంటున్నప్పటికీ ఆయనపై వైసీపీ నాయకులు అనేక రకాలైన దుష్ప్రచారాలకు తెగబడ్డారు. ఎన్ని రకాలైన విమర్శలు చేసినా ప్రజలు నడకుదిటి నరసింహారావు అనే బ్రాండ్‌ని మరచిపోరని, నియోజకవర్గానికి వారు అందించిన సేవల్ని సదాస్మరించుకుంటారన్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం ఆయన తెగువ శ్రమ నాకు ఎప్పటికీ ఆదర్శమన్నారు. వార ఆశయాల సాధన కోసం, నియోజకవర్గానికి కొత్త రూపు సంతరించేందుకు అలు పెరుగక శ్రమించి నడకుదిటి నరసింహారావుకి అసలైన నివాళి అర్పిస్తానని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# ట్రాఫిక్‌కు విఘాతం కలిగించొద్దు

**రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవు : 5వ ట్రాఫిక్ సీఐ బి.బాలమురళీ కృష్ణ**





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** ట్రాఫిక్‌కు విఘాతం కలిగించిస్తే చర్యలు తప్పవని 5వ ట్రాఫిక్ సీఐ బి.బాలమురళీ కృష్ణ సూచించారు. మంగళవారం కృషలంకలోని వైట్ హౌస్ సెంటర్, రామాలయం దగ్గర రోడ్‌లలో 5వ ట్రాఫిక్ సీఐ బి.బాలమురళీ కృష్ణ, ఆర్ యస్ఐ పి.రాజేంద్ర, వారి సిబ్బంది సహాయంతో పర్యటించారు.

ఈ సందర్భంగా రోడ్లని ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న వారి వద్దకు వెళ్లి వారితో సీఐ మాట్లాడారు.. ట్రాఫిక్‌కు ఇబ్బందిని కలిగించేలా రోడ్లపై వ్యాపారాలు నిర్వహిస్తే అత్యవసర సమయాల్లో వచ్చే అంబులెన్స్‌కు ఇబ్బందులు కలుగుతాయని, అంతేగాక మార్గ మధ్యంలో ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉందని ఆయన సూచించారు. వ్యాపారస్తులు వాహనాల రాకపోకలకు ఎలాంటి విఘాతం లేకుండా వెనకకు జరుపుకొని వ్యాపారం చేసుకోవాలని, వారి షాపు వద్దకు వచ్చిన వినియోగదారులు కూడా ట్రాఫిక్‌కు విఘాతం కలగకుండా వాహనాలను పార్క్ చేసే విధంగా వ్యాపారులే చూసుకోవాలని వారికి తెలియజేశారు. ఇకపై రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నట్లు తెలియవస్తే చర్యలు కఠినంగా ఉంటాయని వ్యాపారస్తులను సీఐ హెచ్చరించారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం : గద్దె క్రాంతి కుమార్





**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ 43 సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు ఎదురైనా తట్టుకుని ముందుకు సాగుతుందంటే దాని వెనుక కార్యకర్తల శ్రమ ఎంతో ఉందని గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. మంగళవారం ఉదయం 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్ కు చెందిన కటకం భీష్మకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని గద్దె క్రాంతి కుమార్ వారి ఇంటికి వెళ్ళి అందజేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్ని వేళలా అండగా ఉంటారని తెలిపారు. కార్యకర్తలు ఇంట్లో కష్టం వస్తే అండగా ఉండాల్సిన బాధ్యత తమపై ఉందని ఆయన తెలిపారు. నారా లోకేష్ కూడా కార్యకర్తల కోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గాదిరెడ్డి అమ్ములు, సింగంశెట్టి రమేష్, చిన్నం వెంకటేశ్వరరావు, దేవబత్తుల సుబ్రహ్మణ్యం, నిమ్మల హేమ, తోట లక్ష్మీ ప్రసన్న, మద్దినేని వంశీ, ఇండ్లూరి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### అయ్యప్ప సేవ సంగం వారి సౌజన్యంతో చలివేంద్రాలు ప్రారంభం

**నందిగామ మేజర్ న్యూస్ :** పట్టణంలో వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని, నందిగామ అయ్యప్ప సేవా సంఘం వారి సహకారంతో పట్టణంలో 2 చలివేంద్రాలను నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కమిషనర్ రమణ బాబు, కూటమినేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు మంచినీటి సరఫరా తప్పనిసరి అని, అన్ని ముఖ్య ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గ్రామాల నుంచి పట్టణాలకు వచ్చి పోతున్న ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం అందించేందుకు, ప్రతి గ్రామంలోనూ చలివేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నిర్వాహకులు కొప్పు రమేష్ గురుస్వామి, వెంకన్న గురుస్వామిలను పలువురు అభినందించారు.

## మూగజీవాలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

**గ్రామాల్లో యుద్ధప్రాతిపదికన నీటి తొట్టెల ఏర్పాటు**

**ఉపాధి హామీ పథకం అనుసంధానంతో నిర్మాణం**

**కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య**



**నందిగామ, ఏప్రిల్ 01, మేజర్ న్యూస్ :** వేసవి ఎండల దృష్ట్యా మూగజీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని.. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా యుద్ధప్రాతిపదికన నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మంగళవారం నందిగామ మండలం, ఐతవరం గ్రామంలో నీటి తొట్టె నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో 48 నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరిగిందని.. మంగళవారం మరో 143 ఆవాసాల్లో తొట్టెల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. వేసవి తాగునీటి కార్యాచరణలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ముఖ్యమైన పాయింట్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని.. ఇదే విధంగా పశు సంపదకు తాగునీటికి ఇబ్బంది లేకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సహకారంతో నీటి తొట్టెలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక నీటి తొట్టె నిర్మాణానికి రూ. 33 వేలు మంజూరవుతుందన్నారు. జిల్లాలోని 780 ఆవాసాల్లోనూ నీటి తొట్టెల ఏర్పాటుకు స్థలాలను గుర్తించి, తక్షణమే ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. వేసవి నేపథ్యంలో త్వరితగతిన తొట్టెల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, డ్వామా పీడీ ఎ.రాము, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు..



### గోకులం షెడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**చందర్లపాడు, ఏప్రిల్ 1, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ పండుగ మొదలైంది. ఒకటో తేదీ రావడంతో లాల్ బహుదూర్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, సచివాలయ సిబ్బంది తో కలసి లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్ల ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పంపిణీ చేశారు. చందర్లపాడు మండలం పాటైం పాడు లో అర్హులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసారు. అనంతరం గోకులం షెడ్ల ను ప్రారంభించారు. ఈ ఎమ్మెల్యే సౌమ్య సందర్భంగా మాట్లాడుతూ, "రాష్ట్రంలో పేదలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్నా సరే సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఒక్కొక్కటిని అమలు చేసుకుంటూ వస్తున్నామన్నారు. దేశంలోనే అత్యధిక పింఛన్లను మన ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నాం అని గుర్తు చేసారు. అదే విధంగా వితంతువులైన మహిళలకు సకాలంలో పింఛన్లను అందించే ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం అన్నారు. గతంలో ఈ పరిస్థితి లేదని, పింఛన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రభుత్వ సేవలు అందరికీ అందిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీడీవో



**కంచికచర్ల మేజర్ న్యూస్ :** మండలంలో పింఛన్ల పంపిణీ పండుగలా ప్రారంభమైంది. కంచికచర్ల ఎంపీడీవో బిఎం లక్ష్మీ కుమారి కార్యాలయ సిబ్బందితో కలసి మంగళవారం ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి అర్హులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. రాష్ట్రంలో పేదలు ఉండకూడదనే సదుద్దేశంతో సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రభుత్వం పింఛన్లను పంపిణీ చేస్తున్నదన్నారు. అదేవిధంగా మండలంలో కేటగిరిల వారిగా లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని అందిస్తున్న తీరును ఎంపీడీవో లక్ష్మి కుమారి పరిశీలించారు. మండలంలో ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు సకాలంలో పెన్షన్లు పంపిణీ చేయాలని సిబ్బందిని కోరారు ప్రభుత్వం అందజేస్తున్న పెన్షన్లను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. పెన్షన్ల పంపిణీలో ఎంపీడీవో వెంట ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ టి. దుర్గా మల్లేశ్వరి, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ వెల్లంకి రామారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999